1623

239

సుకాంజలి

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc. No 2110
Date
CUDDAPAH.

★

No. 1
సు-కా
2110

లంక లక్ష్మీపతిరావు, ఎమ్. ఏ.,

DUE DATE SLIP

C. P. BROWN MEMORIAL TRUST

LIBRARY, CUDDAPAH.

Accession Number _____

This book may be kept for not more than 7 days.

1623

239

C. P. BROWN
MEMORIAL LIBRARY.
Acc No. 2110
Date
CUDDAPAH.

సువాంజలి





వక్కలంక లక్ష్మీపతిరావు. ఎమ్. ఏ.

ఆంధ్రభాషాప్రధానోపన్యాసకుడు

శ్రీ కోనసీమా భానోజీ రామర్సుకళాశాల

అమలాపురం.

ద్వితీయ ముద్రణము
ఏప్రియల్ 1970
వేయి ప్రతులు

మూల్యము
మూడు రూపాయిలు

ముద్రణ
లలితా ప్రింటింగు వర్క్సు
రాజమండ్రి-2.

ఇదీ వరుస

1. సుమాంజలి
2. తెలుగుతల్లి
3. నాదేశం
4. ఎందుకు ?
5. అందాలతార
6. ఆమేఘమె కాళిదాసు
7. బాపూజీ పుట్టినరోజు
8. ఎవ రీతడు ?
9. రిపబ్లిక్ దినోత్సవం
10. మల్లెపూవు
11. విద్యార్థి !
12. గాలిపటం
13. నేను !
14. కలువ చెలువ
15. చితికినబ్రతుకులు
16. ?
17. జనవరి ముప్పై
18. మత్త మెందుకు ?
19. మనమంతా ఒక్కటే
20. మేలుకొలుపు

21. విజయదశమి
22. దీపావళి
23. భారతయుద్ధం
24. హిమాలయా !
25. దేవసుందరి
26. వెన్నెలపువ్వులు
27. ఆపివేయవెపాట
28. విశ్వవిలాపం
29. మనపతాక మేమన్నది ?
30. నెహ్రూజయంతి
31. రణభేరి
32. జై జవాన్ ! జై కిసాన్ !
33. అమరవీరుడు
34. కారుమబ్బులు
35. స్వాతంత్ర్యదినోత్సవం
36. కన్నతల్లి

సమీక్ష

లబ్ధప్రతిష్ఠులైనవృద్ధకవులకంటే ఈనాటియువకవులు ఎందరో ఎంతో బాగా వ్రాస్తున్నారు - అనేమాట తరచు ప్రజలన్నోట్లో వినబడ్తు తున్నది. ఇది ఎంత వరకు సత్యం? అని విచారిస్తే నూటికి నూరుపాళ్ళు కాకున్నా చాలవరకు వాస్తవమే అనిపిస్తుంది. పేరు పొందినవాడు వ్రాసే అందులో నిజంగా ఏదో వుండివుంటుంది అన్నిజన్లం చదువుతారు. క్రొత్తవాడు వ్రాస్తే వినని పేరులా అనిపించి తోసేస్తుంటారు. ఇది అందరు పాఠకులకూ వర్తించదనుకోండి. కాని లోక్కంపోకడ అల్లా వుంటుంది. ఏమైనా - యువకవులు వీటిని లెక్కచేయకుండా స్థిర సంకల్పంతో రచన చేస్తూ పోవలసిందే. స్ఫూర్తి అనేది వున్నప్పుడు రచనల్లో ఓజస్సు వస్తుంది. ఆ స్ఫూర్తిలేనినాడు పద్యం నడుస్తుంది కాని అందులో జీవం వుండదు. 20, 30, సంవత్సరాలనాడు ఎంతో చైతన్యవంతంగా వ్రాసి చల్లారిపోయిన కొందరు ఈనాడు పట్టుదలకు పుస్తకాలు వ్రాసి అచ్చు వేశారు. వాటిలో ఓజస్సు అణుమాత్రమైనా కానరాదు.

ఈ సుమాంజలి అనే గేయ సంపుటిని రచించినకవి శ్రీ లక్ష్మీపతి రావుగారు. ఉత్సాహి, పండితుడు. అమలాపురం కళాశాలలో ప్రధానాంధ్రోపన్యాసకులుగా పనిచేస్తున్నారు. వీరు ఇదివరకే ఎన్నో గ్రంథాలు రచించి వున్నారు. వీరి పద్యకావ్యాలలో ముఖ్యంగా పేర్కొనదగినవి పారిజాతసౌరభము, వీరభారతము (రాణీ సంయుక్త,) మున్నగునవి. వీరిపద్యరచన గంగాప్రవాహంవలె అనర్గళంగా వుంటుంది.

సలక్షణ మైనరచన. గేయరచనాప్రక్రియపై ఈయనకు మక్కువ ఎక్కువ. ప్రక్రియ ఏదైనా కవిత్వపుపాలు ఎంత వుంది? అని చూస్తాను నేను. అతిప్రాచీన మైనవృత్తచ్ఛందస్సులో వ్రాసినా, మాత్రా చ్ఛందస్సులో వ్రాసినా, వచనకవిత వ్రాసినా అందులో మెదడుకి మేత వేసేవీ, హృదయాన్ని కదిలించేవి ఎన్ని పంక్తు లున్నాయి? అని చూస్తుంటాను నేను. కనుక లక్ష్మీపతిరావుగారు గేయాలు వ్రాస్తే నాకు సంతోషమే.

అసలు ఈ గేయరచనాప్రక్రియకు పూనుకోవడంలో రెండు సౌలభ్యాలువున్నాయి. ఒకటి : పద్య రచనకు పడవలసినంతశ్రమ దీనికి అక్కరలేదు. హెచ్చుభాషకు వెళ్ళనూ అక్కరలేదు. రెండు : దీనివల్ల పాఠకుడికి అతడు పండితుడు కాకపోయినాసరే సులభంగా అర్థం చేసుకొనే అవకాశం వుంటుంది.

ఇలా అన్నానని అతిసులభశైలిలో పద్యరచన చేసేవారు నన్ను సవాలు చేయవద్దు. కొందరు చాలా సులభశైలిలో పద్యాలు వ్రాయవచ్చు. కాని అందరికీ అన్ని సందర్భాలలో అది సాధ్యపడదు.

" చీకట్ల పొదలలో చిన్ని వెన్నెల పువ్వు
లిన్ని ప్రోవులు కోసి ఎవరు పోశారో ! "

అతిలలితమైనశైలి లక్ష్మీపతిరావుగారిది. మధుర మైనభావన. అయోమయ వాదం ఈయనకు గిట్టదు. ఈయన వ్యక్త పరచినభావం పాఠకునికి సులభంగా ద్యోతకం అవుతుంది. వచనకవిత పేరట వచ్చేరచనలలోని అయోమయ, అసంగత; అపభ్రంశ భావజాలం ఈయనరచనలలో కానరాదు.

" గగనసుందరి కబరీభరము నిండుగా
ఇన్ని పువ్వులు దూసి యెవరు ముడిచారో ! "

నల్లకల్వలనడుమ తెల్ల పువ్వు లమర్చి
ఇంత నేర్పుగ జడను ఎవ్వ రల్లారో !
ఇన్ని పువ్వులనడుమ ఈ పెద్దపూ వేమొ !
ఇంత చక్కనిపూవు నెవరు తెచ్చారో ! ”

ఇలా సాగుతుంది లక్ష్మీపతిరావుగారిరచన. ఈ కవితాసంపుటిలో అనేక విషయాలపై ఖండకృతు లున్నవి. కొన్ని దేశభక్తి ప్రబోధకములు, కొన్ని శృంగార సురభిళములు, కొన్ని వేదాంతబోధకములు వున్నవి.

“ చేతి కైదువ్రే ళ్ళెందుకు ?
పంచభూతములకలయిక
బ్రతు కస్థిర మనడానికి ” – వంటివి

“ ఆ మేఘమె కాళిదాసు ” అన్న శీర్షికను కవిత ఎంతో మనోహరంగా వుంది. అమరవధూనిలయాల్లోని అగరుధూపాలూ, విరహిణుల వేచ్చనినిట్టూర్పులూ, నందనవనమారుతములూ, కలగలసి ఆమేఘరూపం ధరించినట్లు భావించారు కవి. కమనీయకల్పన. మధురభావబంధుర మైనకవిహృదయంనుండి అమృతకలశాలు ఎన్నో బయలువెడలినవి కవితారూపములో.

కవిగారు ఈ సంపుటిని సహృదయులు, స్వయంగా భావుకులు, భాషాభిమానులు, మిత్రసులభులు ఐన శ్రీ దామోదరం సంజీవయ్యగారికి అంకితం చెయ్యడం నా కెంతో ఆనందాన్ని కలిగించింది. శ్రీ సంజీవయ్యగారు ఎంతఉన్నతపదవిలో వుంటే అంత నమ్రులవుతారు. రాజ

కీయాలక్షణాలొణభ్వని నలువైపులా వున్నా కమనీయకవితాకోకిలగానం వినడానికి ఆరాటపడతారు. కవులకు, రచయితలకు తోడ్పడడానికి ఏనాడూ వెనుకాడరు. రాజకీయనాయకులలో అంతటి కళాప్రియత్వం చాలా అరుదనే చెప్పాలి. వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నెన్నో సాహితీసంస్థలకు, ఎందరెందరో సాహితీపరులకు వారు ఉదారంగా సహాయం చేసిన విషయం మరువలేను. అట్టి మహానుభావుడు ఈ కృతికి భర్తగా లభించడం లక్ష్మీపతిరావుగారి అదృష్టమనే చెప్పాలి. మున్ముందు ఈ కవినుండి ఇంకా ఎన్నో మనోహరమైన రచనలను ఆశిస్తూ ఆయనకు ఉజ్జ్వల భవిష్యత్తును కాంక్షిస్తున్నాను.

ఆలిండియా రేడియో, మద్రాసు
30_5_1966

— దాశరథి

పరిమళ ప్రకాశి

లక్ష్మీపతిరావుగారు అచ్చమైనకవులు. మెత్తగా ఊహించే చిత్తంకలవారు. కలకండలాంటిశబ్దాలను సంతరించి కలగానం పలికించే ఉపజ్ఞఉన్నభావుకులు. అప్పుడప్పుడు వీరు దూసినరకరశ్మాలరంగుల పువ్వులను దోయిలించి ఇప్పుడు ఈరూపకంగా శ్రీ దామోదరంవారికి సమర్పించారు. ఈ తెలుగుపూలు వలపు లెగజిమ్మేవి; మరందధార లెలయించేవి. వాటిపరిమళ రేఖల్ని పాఠకులు స్పృశించే లోపుగా ఒకటి రెండు మాటలు :

ఈకవి బలమైనభావుకుడు. నిజానికి కవు లందఱూ భావుకులే. కాని విత్కవులు కొందఱు ఊహాలఉడ్డీనంలో మైమరచిపోయి సుతారంగా చెప్పవలసిన చోట సోదిచెప్పడం జరుగుతుంది. పర్యవసానంగా సుకుమారభావుకతకు బదులుగా సోపజ్ఞాప్రదర్శనం తప్పదు. ఈకవి వస్తుతః పండితుడు. ఈ సంపుటిలోని శబ్దశుద్ధిని పరిశీలిస్తే ఇది స్పష్టం. కాని ఈకవికి వస్తుతః ఉన్నవిద్వత్తను ఆయన భావుకత మింగివేసింది. 'ఆమేఘుమె కాళిదాసు' అన్న గేయంలో ఈశక్తి అంచు లూరసికొని ప్రవహించింది. ఈగేయంలో కవిగారు మామూలుమబ్బు ఎలా పుడుతుందో తెలిసి ఊహించారు. అంతటితోనే ఆగిపోలేదు. దానికి కల్పనాసౌరభాన్ని జోడించారు. 'మేఘసందేశం' చదువుకొన్న కవ్యాత్మను కలగలిపారు. ఫలితం ఒకఅపూర్వమేఘావతరణం. 'ఆ మేఘుమె కాళిదాసు- ఆ పరిమళ మతని కీర్తి", అమృతభావుకత లక్ష్మీపతిరావుగారిది.

ఇంతటిభావుకత ఉన్నవాడు కాబట్టే ఈ కవికి ఒకానొక ప్రకరణంలో కారుమబ్బులు అయూబ్ ఖాన్‌లా గర్జిస్తున్నట్టు కనిపించాయి. అయితే ఈ మబ్బులు ఎంతకాలమో నిల్వలేదు.

"తన జీవనసామాగ్రిని మనవాహినివశ మొనర్చి డిల్లవోయి కార్మబ్బు తెల్లవోయి కనిపించెను." ఎంత చక్కనినిర్వహణశక్తి కవిది!

నేను ముందే మనవిచేసినట్లుగా ఈ సంపుటి రకరకాల పువ్వులపుటి. దేశాభిమానం, ప్రణయగానం, ప్రకృతి మధుపానం - అన్నిలక్షణాలూ లలితాకృతి వహించినకమనీయకృతి యిది. 'గాలిపటం' అనేశీర్షిక కనుతీసుకుంటే వక్కలంక వారు 'చెదు'ను ఎకసక్కెం మాడడంలో ఎంతటిదిట్టలో తెలుస్తుంది.

"కీ లెఱిఁగినరాజకీయవాదియు వోలె
గాలివాలునుబట్టి కదలు గాలిపటమ్ము."

ఈరకమైన పంక్తుల్లో వెచ్చనిఅధిక్షేపం వెల్లివిరిసింది. 'మత మెందుకు?' 'మనమంతా ఒక్కటే', 'విశ్వవిలాపం' లాంటి ఖండికల్లో కవిగారికి మనిషితనంపట్ల మంచితనంపట్ల ఉన్న మమకారం కనిపిస్తుంది. 'నేను' అనేది ఇతనిజిజ్ఞాసకు దిద్దినకవితారూపం. రంగుల్లో భేదమున్నా ఈ సంపుటిలోనిసుమాలన్నీ రమణీయ పరిమళాలను విరజిమ్మేవే.

ఈకృతి సహృదయులరసహృదయాల్లో సముచితస్థానం పొందుతుందని ఆశిస్తున్నాను.

హైదరాబాదు
3-7-66

డా॥ సి. నారాయణరెడ్డి

కృతజ్ఞతాంజలి

ఈసంపుటిలోనిగేయాలు కొన్ని ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, ఆంధ్రప్రదేశ్, ప్రసవంతి, జనధర్మ పత్రికలలో వెలుగు చూచినవే. వానినిందు చేర్చుట కనుమతించిన ఆయా పత్రికాధిపతులకు నేను కృతజ్ఞుడను. కేవలము ప్రాచీన కవితామార్గగామి నగునన్ను గేయరచనకును ప్రోత్సహించిన సుప్రసిద్ధకవులు శ్రీ కందుకూరి రామభద్రరావుగారికిని, నా రచన లకు పత్రికాముఖమున బహుళప్రచార మొసగినసహృదయ సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారికిని నానమస్సు మన స్సులు. ఈ గేయసంపుటిపై తమ అమూల్యాభిప్రాయము లొసంగిన సాహితీసహవ్రతులు శ్రీ దాశరథిగారికిని, డాక్టరు సి. నారాయణరెడ్డిగారికిని నా కైమోడ్పులు. నాయీ రచనను ప్రోత్స హించి అనతికాలములోనే యీద్వితీయముద్రణమును వెలువ రించుటకు కారణభూతులైన సహృదయులకు నాకృతజ్ఞత.

మనప్రియతమప్రధాని స్వర్గీయ శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి గారిపై నాగేయములను ధ్వనిముద్రితములు గావించిన H. M. V. గ్రామఫోన్ కంపెనీవారికిని, "ఆంధ్రపుణ్యక్షేత్రములు" అను పేరుతో నాగేయములను రికార్డుగా వెలువరించినకొలంబియా గ్రామఫోను కంపెనీవారికిని, దేశభక్తిగేయముల పోటీలో నాకు

ప్రథమబహూమాన మొసగి నారచనలను ప్రసారముచేయుచున్న
ఆలిండియా రేడియోవారికిని నేను ప్రత్యేకముగా కృతజ్ఞుడను

రెండేండ్లక్రితము నిర్వహింపబడిన పదునాలుగవ బాల
సాహిత్యరచన పోటీలో నా "స్వతంత్రభారతికి" ప్రథమ బహూ
మానముగా వేయిరూప్యముల పారితోషిక మొసంగిన కేంద్ర
ప్రభుత్వ విద్యాశాఖవారికి నేను ప్రత్యేకముగా కృతజ్ఞుడను.

బహుకార్యభారనిమగ్నులయ్యును నారచనలను సావధాన
ముగా చదివి సముత్సాహముతో నన్ను ప్రోత్సహించుచు వచ్చిన
భారతప్రభుత్వ పారిశ్రామిక శాఖామాత్యులు శ్రీ దామోదరం
సంజీవయ్యగారి సహృదయతకు సముపహారముగా ఈ సుమాంజ
లిని సవినయముగా సమర్పించుకొనుచున్నాను.

ఇట్లు,

అమలాపురం.
20-3-1970.

వక్కలంక లక్ష్మీపతిరావు
ఆంధ్రశాఖా ప్రధానోపన్యాసకుడు
శ్రీకోనసీమాభానోజీరామర్స్కశాఖాల.

పుష్పాంజలి

భారత ప్రభుత్వ పారిశ్రామిక శాఖామాత్యులు

శ్రీ దామోదరం సంజీవయ్యగారికి

నాయెడందనందనమున
నన లెత్తినకవితాలత
విరబూసినవిరజాజుల
పరువమ్ములు కను మివిగో !

ఈతెలుంగుపూలు వలపు
లెగజిమ్మట నీకోసమె !
ఈవిరులు మరందధార
లెలయించుట నీకోసమె !

నీమృధులహృదంతరాన
నిలిచి పరిమళించాలని
నీకోసమె మమత లెల్ల
నిలుపుకొన్నవిరు లివిగో !

విరిసినయాసుమరాజుల
వికసనములు నీకోసమె !
వాడనియీవిరజాజుల
వలపు లెల్ల నీకోసమె ! !

తెలుగుతల్లి

నవోదయం ! శుభోదయం !
ఆంధ్రభారతికి మహోదయం !

ప్రౌఢరాయన్నపురత్నశాలలో
బంగరుపూజలు వడసినతల్లికి ॥నవో॥

సురుచిరసుమధురశుభలక్షణ యై
మన్నన లందినమధురభారతికి ॥నవో॥

రమణీయాసమరసజగత్తులో
మై మఱపించెడుమహాంధ్రవాణికి ॥నవో॥

కవితావల్లికి శుభోదయం !
కళామతల్లికి నవోదయం !!

నా దేశం

ఈదేశం! నాదేశం!
భారతదేశం! నాదేశం!

పరులముందు తల వంచనిరాణా
ప్రతాపు పుట్టిన దీదేశం!
రుద్రమదేవుల ఝాన్సీలక్ష్మీల
రూ పొందించిన దీదేశం!!

రసహృదయులు సమ్రాట్టులు కవులకు
పలకి పటిన దీదేశం!
ఖాల్ కరగించెడిఅమరగానమున
పరవశించినది నాదేశం!!

మొగలుగుండెలో పొంగినప్రేమకు
ప్రాణము పోసిన దీదేశం!
బండఖాళ్ళకును భావావేశము
నలవరించినది నాదేశం!!

అణువణువున ఆత్మాభిమానమే
ప్రస్ఫుట మౌ నిది నాదేశం!
పరమసాధ్వులను కని పులకించిన
పవిత్రదేశం నా దేశం !!

బుద్ధుడు శంకరభగవత్పాదులు
పుట్టి పెరిగినది నాదేశం!
ఆపరమాత్ముడు రామకృష్ణులుగ
అవతరించినది నాదేశం !!

కర్మవీరులను ధర్మవీరులను
కని పెంచిన దిది నాదేశం!
శాంతిదూతలను జగతి కొసంగిన
స్వతంత్రదేశం నాదేశం !!

ఈ దేశం! నాదేశం!
భారతదేశం నాదేశం!!

ఎందుకు ?

చేతి కైదు వ్రేళ్లెందుకు ?
పంచభూతములకలయిక
బ్రతుకస్థిర మనడానికి !

మళ్లెకు పరిమళ మెందుకు ?
ఆత్మార్పణతో ఇతరుల
కానందము నిచ్చేందుకు !

అబ్ధికి కెరటా లెందుకు ?
ఎగిరి పడేవాళ్ళపాట్లు
జగతికి చాటేటందుకు !

పువ్వుల కాన వ్వెందుకు ?
బ్రతికే దొకపూటైనా
హాయిగ గడిపేటందుకు !

గులాబీకి ముళ్ళెందుకు ?

సుఖంవెనుక దుఃఖ ముంది
చూడండని చెప్పేందుకు !

కడలికి ఘోష మెందుకు ?
లోకంలో అన్యాయం
పెచ్చు పెరుగుతున్నందుకు !

కవిగా పుట్టడ మెందుకు ?
బ్రతుకు తడిచి రసామృతం
పదిమందికి పంచేందుకు !



అందాల తార

ఎటనో తారాపథాన
అటమటించుఓతారా !
దూరదూరతీరాలను
ఏరికోసమే వెదకేవూ ?


ఎవరికోసమే మెరసేవూ !
ఎవరికోసమే మురిసేవూ !!
తళుకు తళుకుమని మెరసేతారా !
ఎవరవే ? నీ వెవరవే ?

శివునిజటాజూటములో
పరిమళించునవమల్లికవో !
చందమామగిలిగింతలలో మై
పులకరించునందాలరాణివో !

ఇరులు నిండు నీలాలనింగిలో
నిలిచి వెలుగునవదీపకళికవో !
అందము చిందేమందాకినిలో
దోగినజ్యోత్స్నాబాలికవో !

గగనసీమ యనుకడ్డలియలలపై
తేలియాడుమత్యాలమొలకవో !
అమరనాట్యభంగిమముల త్రిదశుల
మనసు దోచునవనర్తకివో !

ఎవరవే ! నీ వెవరవే !!



ఆ మేఘమె కాళిదాసు !

అమరవధూనిలయమ్ముల
అగురుధూపపరిమళములు
గుబాళించి గుబాళించి
క్రొంబొగలై వ్యాపించెను !
కనులకు మిఱుమిట్లు గొల్పు
కాంతి యెదో కదలి వచ్చి
అమరసీమ విహరించెడి
ఆధూమముతో కలసెను !
విరహిణు లొవియచ్చరల
వెచ్చనినిట్టూర్పుగాలి
కమరనదీజల మావిరి
యై దానికి తోడయ్యెను !

సుందరనందనవనమున
సుమడోలల నూగి వచ్చు
హాయి గొల్పుచల్లగాలి
కది మేఘముగా మాఱెను !

ఉజ్జయినీపౌరుల కది
ఒక్క-సారి కనువిం దై
నిం డారెడుభ క్తి నేగి
వెండికొండ దర్శించెను !

ఆదిమదంపతుల గాంచి
ఆమేఘము పులకించెను !
వాగర్థంబులకలయిక
వారిలోన తిలకించెను !

అద్రివిభుని కొనియాడెను !
అయోధ్యపై నడయాడెను !
ఆశ్రమభూముల దరిసెను !
అంతఃపురముల నరసెను !

చిత్రకూటమున విరహాము
చే తపింపయక్షుని గని
గుండె యెల్ల నీ రై యట
నుండి ధారమ్ముగ కదిలెను!
ధారానగరమువంకకు
తరలి పోయి అట నిలిచెను!
పురి రసజ్ఞ హృదయమ్ములు
పురులు విప్పి నర్తింపగ
శ్రుతిహితముగ ధ్వని నించుచు
సుధాధార వర్షించెను!
ఆకురిసినరసధారల
కవని పరిమళము నిండెను!
ఆమేఘుమె కాళిదాసు!
ఆ పరిమళ మతనికీర్తి!!

బాపూజీ పుట్టినరోజు

అది కాఱుచీకటి నల్లాడుభారతా
వని కెల్లి వెలు గొసంగినయుషస్సు
అది ధర్మదేవతవదనమ్మ్మి లేత న
వ్వులతోడ విరబూయుపుణ్యదినము
అది మానవాకృతి నంది యొక్కమహాస్సు
దివినుండి భువికి నేతెంచుపర్వ
మది మహాసమ్రాట్టు నదలించునొక నిరా
యుధశక్తి పొ త్తిళ్ళ నొదుగుదినము

శాంతిదేవతకన్నీటిచార తుడువ
నొకయహింసాతపస్వి సముద్భవించు
పర్వదిన మది-అది భారతోర్వి కెల్ల
దివ్యసంక్రాంతి-అదియె గాంధీజయంతి !

ఎవరీతడు?

హిమశైలోన్నతు డితండు!
ఎవ రోయీ? ఎవ రోయీ?
అంభోధిగభీరు డీత
డెవ రోయీ? ఎవ రోయీ?

హృదయ మెల్ల వెన్న యైన
యిత డచలేశ్వరు డౌనా?
ఆ స్వచ్ఛత-ఆ యున్నతి
అతడే యిత డనిపించును!

ఉపదేశమొ! ఆ దేశమొ!
ఉర్వి కొసగుసందేశము!
భూసురుడో! భూవరుడో!
తేజోభాసురు డితండు!

ప్రాజ్ఞులతో సహవాసము !
రాజభవన మావాసము !
ఎవరో యీకర్మయోగి ?
ఎవ రీదేవేంద్రభోగి ?

శిరమున నుష్ణీషమట్లు
చెలువారుకిరీట మేమి ?
ఉపనిషదమృతస్రవంతి
ఉబికెడుఆవాణి యేమి ?

ప్రాక్పశ్చిమఖండములకు
వారధి యై నిలిచినాడు !
ఆతడు మనరాష్ట్రపతియ ?
ఆర్షభూమి కదిపతియా !!

రిపబ్లిక్ దినోత్సవం !

ఇది రిపబ్లిక్ దినోత్సవం !
ఇది మనోనయనోత్సవం ! !

వికసించె నహో ! మననందనమున
నవభారతరాజ్యాంగసుమం !
స్వేచ్ఛాసమతాసౌరభములతో
పరిమళించినది జనహృదయం !

వాక్స్వాతంత్ర్యం న్యాయం ప్రజలకు
ప్రసాదించె నీ రాజ్యాంగం !
ప్రజాస్వామ్యమును సార్థకమ్ముగా
రూపొందించిన దీ రాజ్యాంగం !

తూర్పేమీ ? పడమ రేమి ?
ఉత్తరదక్షిణము లేమి ?
ఉన్నదేశ మొక్కటే !
ఉన్నజాతి ఒక్కటే !!

చేయి చేయి కలిపి జాతి
ఒక్కటిగా నిలబడదాం !
చరచరా పురోగమించి
జాతియశం నిలబెడదాం !

సుదీర్ఘ మంగళతోరణాలతో
దేశం కలకల లాడిద్దాం !
నభోవీధిలో త్రివర్ణభారత
పతాక రెపరెప లాడిద్దాం !

మల్లెపూవు

వికసించె మల్లీలతాంతము
పరిమళించినది నాస్వాంతము

తెరలు తెరలుగా పొరలు పొరలుగా
కమ్మనివలపులు విరజిమ్మినదీ
నాడెందములో గిలిగింతల నిడి
ఆనందములో తేలించినది ॥విక॥

ఆకులమాటున ఒయ్యారముగా
ఓరచూపులను చూచినది
మవ్వపునవ్వో జివ్వనికులుకై
మల్లియ నామది దోచినది ॥విక॥

మమతలతో మది కవ్వించినది
మధురభావములు వెలయించినది
ఆలుమగలఆనందముకోసము
ఆత్మార్పణమే కాపించినది ॥విక॥

విద్యార్థీ!

లేరా విద్యార్థీ! ముందుకు
రారా విద్యార్థీ!
ఆశాజ్యోతివి నీవేరా!
దేశం బాధ్యత నీదేరా!

'దేశ మే మయిన నాకే?' మంటే
దేశంగతి యిక ఏం కానూ?
స్వార్థం నీలోనూ తలెత్తితే
ప్రపంచ మంతా ఏం కానూ? ॥లేరా॥

కులవైషమ్యపుదొంగఓబిలో
కూరుకుపోయిరి పెద్దలు నేడూ!
బాబూ! నీ వైనా యిక దేశం
బాగుపడేమార్గం చూడూ!!

స్వార్థపరులచదరంగంలో ఒక

పావువి కాబోకూ!
నీనవనీతపుహృదయంలోనికి
నీచభావములు రానీకూ!

మనిషికి మనిషిని దూరం చేసే
అడ్డుగోడలను పడగొట్టూ!
హృదయవికాసము గాంచి యితరులకు
వెలుగుదారులను చూపెట్టూ!!

అందటిలోనూ నిన్ను చూచుకో
అందటినీ నీలోన చూచుకో!!
అదియే గాంధీ జవహరుమార్గం!
అది యెరిగినచో భువియే స్వర్గం!! ॥లేరా॥

గాలిపటం

అల్లదిగో ! అటు చూడు ఆకాశమార్గాన
అటు ఇటూ ఊగి అల్లాడుగాలిపటమ్మ్మె !

క్షీ లెఱింగినరాజకీయవాదియువోలె
గాలివాలునుబట్టి కదలుగాలిపటమ్మ్మె !

తలకు మిక్కిలిబిరుదు కలుగునల్పునివోలె
తనయంతవారు లే రని యాకసము నంటు !


బిరుదుతోకకు గాలి వీలుగాలేకున్న
మఱి ఆమిడిసిపాటు మచ్చునకు కనరాదు !

ఒక్కదారపుత్రోవు నూతగా గొని లేచి
నిక్కి నీలుగుచున్న దక్కడనె అది నిల్చి !

ప్రజకు మోమైన చూపనిపాలకునివోలె
పై కేగి పతన మౌవఱి కుర్వి గనదయ్యె!

మనిషి చేసినఅచేతన మింతటిది యైన
మనిషి యెంతటివాడొ! మఱి యెఱింగిన దెవడు?

అట్టిమనిషిని చేయు తావిశ్వశిల్పి తా
నెట్టివాడో! యెవ్వ డెఱుగ నేర్చినవాడు?



సూర్యాంజలి

నేను !

ఈయనంతవిశ్వములో
నే నెంతటివాడను ?
అణువునైన నౌదునా ? పర
మాణువైన నౌదునా ?

కొందటితో పోల్చుకొన్న
గొప్పవాడ ననిపించును !
ఆకాశమువంక కనిన
'అయ్యో !' అని అనిపించును !!

పర్వతములముందు నేను
పరమాణువునైన కాను !
ఉదధిముందు నే నిలిచిన
ఒకబిందువునైన కాను !!

చిన్నవాడ నైన నేమి ?

చేవ యున్న చాలదా ?
పరమాణువు చూచి నేడు
బ్రహ్మాండము వణకదా ?

జగదీశుడు నాలోనే
సదా వెలుగుచున్నాడట !
సృష్టికర్త నేనే నట !!
సృష్టి యెల్ల నేనే నట !!!

అతనినుండీ వచ్చితి నట !
అతనిలోనే కలియుదునట !
ఇతరులలో నున్ననన్ను
నేనే ద్వేషింతునంట !!

నాలోనే ఉన్నవాడు
నాకు కనంబడ డ దేమొ !
ఈదాగుడుమూత లేమొ !
ఈసృష్టివిచిత్ర మేమొ !

కలువచెలువ


వలపుచెలికాడు నెలరాజు వచ్చి చూచి
కొసరి గిలిగింత లిడి మేలుకొలుపుదాక
నిదుర లేవనెలేవవు నీ ! వ దేమి
రాణివాసమొ ! అది యేమి జాణతనమొ !!

ఆతొగపేనిగూర్చి విరహమ్మున కుత్తుకబంటినీటిలో
నీతను వెల్ల మున్గ తరుణీ ! కను మూసి తప మ్మొనర్తువో !
రాతిరి యంతయున్ శశి సరాగము లాడగ కూర్మి చిప్పిలన్
కైతలు చెప్పి ఆజడలికన్ పగ లంతయు నిద్ర వోదువో !

కలువజవరాల ! పతివియోగమ్మునందు
కన్ను తెరువవు ! ఊర్మిళాకాంత వేమొ !
కానిచో అసూర్యంపశ్య వైనరాజ
వల్లభవొ ! పూవుబోణి ! యెవ్వాతెవొ నీవు !

పతిని కనువేళ నసిమిషత్వము వహింతు
వతడు దరి లేనిచో రెప్ప లసలె విప్ప !
వనిమిషాంగనలకును దక్కనియశమ్ము
దక్కనది నీకు నీ వెంత నధ్యమతివొ !

ఎన్ని తారలనడుమ తా నున్న గాని
నీవలపె కోరు-జాబిలి నిన్నె చేరు !
నేలపై నీవు-నింగిలో నీప్రియుండు !
అమలినప్రేమ కంతస్తు లడ్డు రావు !



చితికినబ్రతుకులు

ఈశ్రమజీవుల పేదగుండెలో
ఎన్ని వ్యధలు దాగున్నాయో !
నిరాశ నిండినయాకళ్ళలో
ఎన్ని కథలు దాగున్నాయో !

ఈశ్రమజీవుల స్వేదవర్షమున
ఎన్ని పొలమ్ములు చెమరించాయో !
ఈకళ్ళల్లో ఏకధారగా
ఎన్ని కాలువలు ప్రవహించాయో !

ఈదీనులసుతిమెత్తనిహృదిలో
ఎన్ని కోరికలు చెరిగాయో !
ఈనులివెచ్చని కన్నీళ్ళల్లో
ఎన్నెన్ని కలలు కరిగాయో !

ఈనినుపేదలఆర్తరవం విని
ఎన్ని గొంతుకలు కసిరాయో !
ఈనిర్భాగ్యులబ్రతుకుబాటలో
ఎన్ని చీకటులు ముసిరాయో !

స్వార్థపరులరథచక్రమ్ముల కీ
బ్రతుకు లెంతగా చితికాయో
ఏడీ ? దేవుడు ఉన్నాడా ? అని
యీకను లెంతగ వెతికాయో !

?

ఆపత్సమయమ్మ్మిలలో
ఆందోళితహృదయానికి
ఉన్నా డనిపించుదేవు
డున్నాడో లేడో మటి !
బ్రహ్మాండమునకన్న మిన్న !
పరమాణువుకన్న చిన్న !!
సగుణు డయ్యు నిర్గుణు డట !
సాకృతియు నిరాకృతి యట !
సకల మతనిలో గల దట !
'అది కా' దని 'యిది కా' దని
యెదో చెప్పి ఉపనిషత్తు
లున్న దెదో చెప్పలేక
ఉక్కిరిబిక్కిరి యైనవి !
'వాఙ్మానసముల కందని
వా' డన్నవి తుట్టతుదకు !!
ఉన్నా డని చెప్పుదేవు
డున్నాడో లేడో మటి !
కాఱుమొయిలుగర్జనలో

కంత మెదో నినదించును !
మెఱపుతీగ మిలమిలలో
మెఱయు నెదో తనువల్లరి !
అది మగువయొ ! మగవాడో !
అందీ అందనిసత్యం !
సూర్యు డెట్టు లుదయించునో !
శూన్య మేల భాసించునో !
ఉదధి యేల ఘోషించునో !
ఉర్వి యేల కంపించునో !
మాటల తేలనిసమస్య !
మనసుల కందనిసమస్య !
జన్మించినప్రతిజీవియు
చచ్చుట కేకారణమో !
తనసృష్టిని చేజేతులి
తానే హరియించునతడు
మానవుడో ! దానవుడో !
ఉద్రిక్తుడో ! ఉన్మత్తుడో !
చెప్పెడువా డెవ ? డీముడి
విప్పగలుగువా డెవ్వాడు ?

జనవరి ముప్పై

తే. గీ. ఒకయశోకుడు నొకబుద్ధు డొక్కక్రీస్తు
ఒకరూ పయి ఆతడు రూపొందినాడు
ఆ మహాత్ముడు "రామ ! రామా !" యటంచు
తనువు చాలించి అమరుడై తరలినాడు !

సీ: ఇది శాంతిదేవతయెడద రక్తము చింది
వరద లై ప్రవహించుపాడురోజు !
ఇది భారతప్రధానివదనమ్మ కన్నీట
దోగిపోయినమహాదుర్దినమ్మ్మ !
ఇది ధర్మదేవతహృదయమ్మ్మ బ్రద్దలై
దురపిల్లిపోయినదుర్ముహూర్త !
మిది విశ్వమానవహృదయాన గాఢాంధ
కారముల్ క్రమ్మినకాళరాత్రి !

ఇది అహింసాతపస్విని హింసతోడ
పట్టపగటనె తెగబడి పొట్ట బెట్టు
కొన్ననాజాతి తలయెత్తుకొనగలేక
తొట్రువడి క్రుంగిపోయినదుర్దినమ్మ్మ !

సీ : అమరత్వమును రాక్షసము పట్టి దిగద్రొక్కి
శివ మెత్తి తాండవించినది నేడు !
పరిపూర్ణమానవత్వము గుండుదెబ్బకు
ఎదు రేగి ఒరిగిపోయినది నేడు !
రఘుపతిరాఘవరామసంకీర్తనం
బిల యెల్ల మూగవోయినది నేడు !
బోసినవ్వులతాత హాసమ్మ కబ్బైన
దని ప్రపంచము తపించినది నేడు !

విశ్వమున కెల్ల వెలుగు చూపినధరిత్రి
యిరులకడలిని మునిగి పోయినది నేడు !
భారతీయ మహాజనావళికి బ్రతుకు
చితికి మాయనిమచ్చ వచ్చినది నేడు!!

మత మెందుకు ?


మతంపేర కులంపేర
మన సంతా విష మైతే
మానవులను దానవులుగ
మార్చివేయుమత మెందుకు ?

చదువుకొన్నవాడుకూడ
శాఖామృగ మైపోతే
సంస్కారం లేనివాని
చదు వెందుకు ? పద వెందుకు ?

ప్రక్కవానిపై ద్వేషం
పడగ విప్పుకొనువానికి
గీతాభాష్యము లెందుకు ?
చేతికి జపమా లెందుకు ?

బ్రతికి యున్న పేదవాని
పైన జాలి లేకుంటే
చచ్చినబందుగుల పేర
సమారాధనము లెందుకు ?

నామతమే గొప్ప దని
నాదేవుడె అధికు డని
అహం పెంచుమత మెందుకు ?
అజ్ఞానపుబ్రతు కెందుకు ?



మన మంతా ఒక్కటే !

అంతా ఒక్కటే !
మన మంతా ఒక్కటే !

రేకులు వేరైన కాని పద్మ మొక్కటే !
వ్యక్తులు వేరైన కాని జాతి యొక్కటే !
భాషలు వేరైన కాని భావ మొక్కటే !
స్వాంతములం దుప్పొంగేజాతీయత ఒక్కటే

హిందు వైన ముస్లి మైన
భరతమాతబిడ్డడే !
ధన మున్నా లేకున్నా
తల్లిప్రేమ కర్హుడే !


తూ ర్పేమీ ? పడమ రేమి ?
ఉత్తరదక్షి ణములేమి ?

ఉన్నదేశ మొక్కటే!

ఉన్నజాతి ఒక్కటే!

ఒకపతాకనీడక్రింద
ఉన్నాం మన మొక్కటే!
రాజ్యాంగపుదృష్టిలోన
ప్రజ లంతా ఒక్కటే!!

అంతా ఒక్కటే!
మన మంతా ఒక్కటే!!



మేలుకొలుపు

మేలుకొనరా ! మేలుకొనరా !
మేలుకొనరా ! తమ్ముడా !
మేలుకొని నిద్రాభు లందఱి
మేలుకొల్పర ! తమ్ముడా !
తతప్రతీచీదేశముల స్వా
తంత్ర్యభానుం డుదయ మందెను ?
ఇరులు తొలగనియితరజగతిని
ఈక్షణమె మేల్కొల్పరా !
నవనవోజ్జ్వలభావదీప్తులు
అవఘళించెడుభరతఖండపు
వెలుగులను విరజిమ్మి యావ
ద్విశ్వమును మేల్కొల్పరా !
బుద్ధదేవునిపుణ్యభూమిని
పుట్టి చరితార్థుండ వైతివి !
మారణాస్త్రభయప్రకంపిత
మహికి జీవము నిల్పరా !

జాతిపిత గాంధీమహాత్ముడు
సాగిపోయినపథమునం జని
'జయము నా' దనుధైర్యమున ని
ర్భయముగా జీవించరా !

స్వార్థకులమత దేశభాషా
పరిధు లన్నియు దాటి నెహ్రూ
విశ్వకల్యాణైకభావన !
విపులముగ పండించరా !

మానవుడ వై పుట్టినందుకు
మనుజులకు నీపేరుమీదుగ
మంచి నేదో యొసగకుండగ
మరలి పోకుర ! తమ్ముడా !

మేలుకొనరా ! మేలుకొనరా !
మేలుకొనరా ! తమ్ముడా !
మేలుకొని నిద్రాళు లందలి
మేలుకొల్పర ! తమ్ముడా !

విజయదశమి

ఎప్పుడో అనుకొన్నయీవిజయదశమి
ఇప్పుడే తెచ్చినది యెదో వింతమిసిమి!

కలక దేటిననదులు గలగలా ప్రవహించె!
అలుక వీడినయల్లు డత్తింటి కరుదెంచె!

పుడమిచేడియమేన పులకాంకములు నిండె!
కడలెఱుంగనిహాయి కర్షకునియెద పండె!

ఎండవానలనడుమ నిండె నేదో సొగసు!
పండుగకు ప్రతివానిగుండెలో లేవయసు!

ఆయుధపూజలే ఔర! ఎచ్చట గన్న!
మాయమ్మ దుర్గమ్మమహిమలే యెటు విన్న!

మహిషమర్దనికంట మందారములు పూచె!
మహి నెందు కనుగొన్న మహితశౌర్యమె తోచె!

నీలాలనింగిలో నిల్చె నదె హరివిల్లు !
బాలవీరులు చేత బట్టి రొక్కొకవిల్లు !

ఏదుష్టశక్తిపై కెత్తి పోదురో యేమొ !
సాదురేగినరీతి చనెడుబాలురు తాము

వదలుచో బజీమీద వచ్చి పై బడులాగె
అదిర ! శారదరాత్రియం దేగ్గు లూరేగె !

అసురశక్తుల కంతధైర్యం బేమొ !
ఈశరద్ఋతువున కింత శౌర్యం బేమొ !

ఎప్పుడో అనుకొన్నయీవిజయదశమి !
ఇప్పుడే తెచ్చినది యెదో వింతమిసిమి !

దీపావళి

దీపావళి ! దీపావళి !

దేశ మెల్ల దీపావళి !

దిగ్దిగంతదీప్తిమంత

జ్యోతిర్మయరూపావళి !

నరకుఁ డొకలోకకంటకుఁ డెన్నఁడో చావ

నింటింట నీనాటి కెంత కోలాహలము !

ఎంత కోలాహలము !

ఏమి హేలాబలము !!

క్రొత్తనరకాసురులు ! క్రొత్తనరకాసురులు !

ఉత్తరపుటెల్లలో క్రొత్తనరకాసురులు !!

వరకాసురులు ! కాదు -

నరకాసరమ్ములు !!

జువ్వలు ! జువ్వలు ! తారాజువ్వలు !
తారాపథమును చేరేజువ్వలు !

రివ్వు రివ్వు మని రిక్కలగుండెలు
దూసుకు పోయేనిప్పులరవ్వలు !

నేపాలో చైనీయుల తాకిన
వీరవరుల తలపించేజువ్వలు !

జువ్వలు ! జువ్వలు !
తారాజువ్వలు !


చిచ్చుబుడ్లు ! చిచ్చుబుడ్లు !
చి చ్చుమిసేచిచ్చుబుడ్లు !

అన్యులసంతోషానికి ఆత్మార్పణ మొనరించే
స్వార్థరహితు లైనభరతసైనికులను తలపించే
చిచ్చుబుడ్లు !
చిచ్చుబుడ్లు !

కాంతివలయములు ! కాంతివలయములు !
ఆ 'మావో' హృది నాక్రమించుటకు
అమవసచీకటి నంపువలయములు !

నరకాసురు లెంతమంది
తిరకా సై పోవలేదు !
ఎంతమంది పోవలేదు !
ఎంతమంది చావలేదు !

దీపావళి ! దీపావళి !
దేశ మెల్ల దీపావళి !



భారతయుద్ధం

రావోయీ ! రావోయీ !
భారతవీరా ! రావోయీ !

ప్రశాంతహృదిలో
అశాంతి నిండెను !
మంచుకొండలో
మహాగ్ని మండెను !!

అడుగో ! భారతసతిచేలాంచల
మపకర్షించినదుశ్శాసనుడూ !
మాయపాచికలతో మనసీమలు
దురాక్రమించినదుర్యోధనుడూ !

ఎన్నాళ్ళని కానక పడి యుందుము ?
ఎదు రై పోరక ఎన్నే ళ్లుందుము ?
హద్దు మీఱుదుర్మార్గులచే ఇ
ట్లవమానము లెన్నాళ్ళు భరింతుము ?

శౌర్యం మనలో చల్లారినదా ?
శాంతికాముకత మితి మీరినదా ?
అధర్మపరులను మధింప మనలో
స్వధర్మశూరులు కలి వైనారా ?

అజాతశత్రుడు ఆజ్ఞాపించెను :
అల్లదిగో ! రణభేరి మ్రోసెను ?
అరాతిసేనల చెండాడుటకై
అన్నా ! ముందుకు రావోయా !

ధర్మపక్షమున పోరాడుటకై
ధర్మవీరుడా ! రావోయా !
ధర్మమె చివరకు జయించితీరును
ధర్మయుద్ధ మిది రావోయా !

యువాభిమన్యూ ! రావోయా !
రణాభిమన్యూ ! రావోయా !
కన్నతల్లి అవమానక్లేశము
గడవద్రోయగా రావోయా !

రావోయా ! రావోయా !
భారతవీర ! రావోయా !

C. P. BROWN
MEMORIAL LIBRARY.
Acc No 2-1-10
Date
CUDDAPAH.

హిమాలయా !

ఓహిమాలయా ! ఓహో ! హిమాలయా !!
దయామయా ! మణిమయాలయా !!

విరబూచినసీపందిరివిరజాజులు ఆహారలు !
అభిషేకోదక మట నీ కమరగంగాజలధారలు !

అఖిలలోకములను కన్న అమ్మను కన్నావే !
ఇల్లటికపుటల్లునిగా ఈశు నిలుపుకొన్నావే !
ఓహిమాలయా ! ఓహో ! హిమాలయా !!

గంగాసంగీత నాట్యభంగిమ లకు పొంగే వట !
సురతరుణీశృంగారరసైకభూమి వయ్యావట !

పరమయోగసమాధిలో పారవశ్య మందేవట !
ఆర్షఋషులదివ్యవాణి నందఱి కందించావట !!

ఓహిమాలయా ! ఓహో ! హిమాలయా !!

పరమశాంతమూర్తివి మాపక్షము వహియించావే !
చైనీయులపై నగ్నిజ్వాలలు కురియించావే !!
నిన్నటిదా మొన్నటిదా నీకు మాకు సంబంధం ?
యుగయుగాలనుండి మనకుఉన్నది యీఅనుబంధం!

ఓహిమాలయా !
ఓహో ! హిమాలయా ! !

దేవసుందరి

గలగలా గంగమ్మ కదలి పోతుంటే
మిలమిలా నీకళ్ళు మెఱిసిపోతుంటే
తెప్ప వాల్చక నువ్వు నన్ను చూస్తుంటే
ఇంక స్వర్గము వేఱె యెక్కడున్నాదే?

ఘల్లు ఘల్లున నువ్వు కాలు కదిలిస్తే
ఝల్లు మని నామనసు పరవశిస్తాదే
నాట్య మంటే వేఱె యిం కేమి టుందే?
నాకలోకము వేఱె యిం కెక్కడుందే?

మిలమిలా తళతళా నువు మెఱిసిపోతే
చరచరా నామనసు కరిగిపోతాదే!
మెరపుతీ గంటె యిం కెక్కడున్నాదే?
మేఘు డంటే వేఱె యెక్కడున్నాడే?

నీవొళ్ళు తళతళా మెఱిసిపోతుంటే
ఒళ్లంత కళ్ళుగా నేను చూస్తుంటే
దేవసుందరి వేఱె యెక్కడున్నాదే?
దేవేంద్రు డంటె యిం కెక్కడున్నాడే?

వెన్నెలవువ్వులు

చీకట్లపొదలలో చిన్ని వెన్నెలపువ్వు
లిన్ని ప్రోవులు కోసి యెవరు పోశారో !

గగనసుందరికబరికొభరము నింతుగా
ఇన్ని పువ్వులు దూసి యెవరు ముడిచారో !

నల్లకల్వలనడుమ తెల్లపూవు లమర్చి
ఇంత నేర్పుగ జిడను ఎవ్వ రల్లారో !

ఇన్ని పువ్వులనడుమ ఈ పెద్దపూ వేమో !
ఇంత చక్కనిపూవు నెవరు తెచ్చారో !

ప్రొద్దుతిరుగుడుపువ్వో ! మద్దబంతియొ ! పింత
అందాలు చిందించు అది యేమిపువ్వో !

ఆపూవుతేనెకై ఆశించి ఆనడుమ
గండుతుమ్మెద లెన్ని క్రమ్ముకొన్నాయో !

అంతదూరమ్ములో ఆపూవు వికసింప
ఎంతతీయనివలపు లెడద నిండాయో !

ఆపూవు నారాణి కర్పింతునా రేయి
కిలకిలా చెలిమోము కలకలా యనదా ?

కలువపువ్వులజల్లు కొనుకగ నీదా ?
నిలువునా నాయెడద పులకించిపోదా ?

తరుణి న న్కరగించి తను కరగిపోదా ?
మనసు లేఅమరసీమకొ తేలిపోవా ?

ఆపివేయవె పాట !

పలుకుతేనియలు నీ
పాటలో చిలికేవు !
కోటివీణియలు నా
గుండెలో మీటేవు !

ఏకొమ్మ దాగినావే ? కోకిలమ్మా !
ఈపాట కర్థ మేమే ? కోకిలమ్మా !

తీయమామిడిమీద
తీయగా హాయిగా
తీయుదువు రాగాలు-ఎవరు నేర్పారే ?

చిగురుటాకులు మెక్కి
వగ రెక్కుగొంతుతో
పొగ రెక్కి యేమిటే పాడుతున్నావూ ?

గానమ్మలో నీవు
కరగిపోతున్నావ ?
ప్రియుడు ద వ్వోటచే
విలపించుతున్నావ ?

నీ పాట కర్థమును
నే నెఱుంగను కాని
వినగానె నాగుండె
విరహమ్మ్మపా లాయె !

ఆపివేయవె పాట ఓకోకిలమ్మా !
ఓపలేనే మనసు ఓకోకిలమ్మా !

విశ్వవిలాపం

చాచానెహ్రూను కనని
జన్మ మెందు కెత్తే నని
ఇపుడే పుట్టినపసికం
దెంతో విలపిస్తున్నది !

అమరజీవి నెహ్రూ తమ
ఆత్మలలో నిలువగనే
కవులకలాల్ నులివెచ్చని
కన్నీరు విడుస్తున్నవి !

జవహరుమన్నన లందని
జన్మ మెందు కెత్తేనని
నేడే విరిసినగులాబి
వాడి రాలిపోతున్నది !

జాతిరత్నమును నాచేయి
జాఅవిడుచుకొన్నా నని
హిందూమహాసముద్ర
మెంతో ఘోషిస్తున్నది !

"మానవతామూర్తి యైన
మానెహ్రూ యిక లే" డను
హిమవంతునికన్నీ రే
యే రై ప్రవహిస్తున్నది !

ఆలేనవ్వులవెన్నెల
అరయుభాగ్య మిక లే దని
పట్టలేక ప్రకృతి వేడి
నిట్టూర్పు విడుస్తున్నది !

అయ్యయ్యో ! శాంతిదూత
అస్తమించినాడే ! యని
విహ్వలించి విహ్వలించి
విశ్వం విలపిస్తున్నది !

మనపతాక మే మన్నది?

ఏ మన్నది? ఏ మన్నది?
మనపతాక మే మన్నది?
దీక్షతో శ్రమించి యిల్లు
తీర్చి దిద్దుకొ మ్మన్నది!
జవహరుపండితునియడుగు
జాడలలో పొ మ్మన్నది!
మాఱుతున్నకాలంలో
మనుషులు మాఁ లన్నది!
కులవివక్ష మతవివక్ష
కూల్చివేసి ర మ్మన్నది!
భాషలు వేఱైన జాతి
ప్రాణ మొక్కటే అన్నది!
అధికారవ్యామోహం
అంతరించవలె నన్నది!
అవినీతికి దిగజాఱుట
అధమాధమ మని అన్నది!

అధికలాభములకోసం
ఆరాటం తగదన్నది !
ప్రక్కవానిబ్రతుకు దెరువు
ఒక్కపిసరు చూడన్నది !
దేశసేవకై నేడే
దీక్షను గైకొమ్మన్నది !
ఉత్సాహంతో ముందుకు
యువకులు రావా లన్నది !
హద్దుమీఱు నీవైరుల
నదుపున నిడుకొమ్మన్నది !
వీరభారతీయుడ వను
పేరు నిలుపుకొమ్మన్నది !
సైహ్రూదేశమువాడవు
నీకు సాటి యెవ రన్నది !!
విశ్వశాంతిసాధనలో
విశ్రమించవ ద్దన్నది !
స్వాతంత్ర్యము ప్రతిపౌరుని
జన్మహక్కు మన్నది !

పారతంత్ర్య మెట నున్నా
ప్రతిఘటించి ర మ్మన్నది!!
ప్రాక్పశ్చిమఖండములను
వారధి వై నిలు మన్నది!
శాంతిదూతవై మహి కా
శాజ్యోతివి క మ్మన్నది!

బ్రతుకు పచ్చకప్పురముగ
పరిమళించవలె నన్నది!
పరిమళించవలె నన్నది!!

నెహ్రూ జయంతి

నేడు భారతజాతినేత పుట్టినరోజు
ఇది శాంతిదూత అభ్యుదయ మందినరోజు

భరతమాతకు కడుపు పండినది యీనాడె
భరతజాతికి బ్రతుకు పండినది యీనాడె

బాలబాలికలకు పర్వమే యీనాడు
భారతీయుల కెల్ల పండుగే యీనాడు

పాలబుగ్గలగులాబీలు చిందెడుహాస
మేల లే దీనాడు? ఏల వాడెను నేడు?

ప్రతివానివదనమ్ము ప్రతివానిసదనమ్ము
ఈరీతి చిన్నవోయిన వేమి యీనాడు?

జయగీతికలు మాని జనహృద్వీపంచికలు
ఏల నైరాశ్యగీతాలాపనము చేయు?

బాలబాలికలలో పూలమాలికలతో
ఏడి చాచా నెహ్రూ ? ఈనాడు కనరాడు ?
స్వర్గస్థు డయ్యేనా జవహరుం ? డీమాట
నాదేశజను లెవరు నమ్మజాలనిమాట !

అట ప్రజాస్వామ్య మన్నది మచ్చునకు లేదు !
అదివిని క్షణమైన నతడు నిల్వానెలేడు !
నవభారతావనియె జవహరునిస్వర్గమ్ము !
ప్రజలె మాజవ్హారునిపంచప్రాణమ్ములను !
ఈప్రజాహృదయమ్ము నీమహాస్వర్గమ్ము
నెడబాసి జవ్హారుం డెచటికిని పోలేడు !
అతడు విశ్వాత్మ డై అఖిలప్రజాహృద
యము లేలుచున్నాడు ! అమరు డై యున్నాడు !

హలము పట్టినవానిపొలములో కనిపించు :
కలము పట్టినవానితలపులో పులకించు !
గంగలో జలధిలో గాలిలో నేలలో
కనిపించు నతగాడె ! వినిపించు నతగాడె ! .

అదిర ! భారతభూమి నణువణువునం దతడె !
అటు విన్న ఇటు విన్న అతనిసందేశమ్మె !

విశ్వమోహనముగా వినిపించు ఆవాణి
మూగవో దేనాడు-మ్రోగు నీలో నేడు !

అజరామరం బైన అతనిరూపము నేడు
అందటిడెందమ్ములందు నిండెను చూడు !

అవనిలో భారతీయత వెల్గునన్నాళ్ళు
అజరామరుం డతడు ! అజరామరుం డతడు ! !

రణభేరి

పరసేనలసవ్వడి విని
ఉలికి చూచె హిమాలయం!
వారిధి యై ఘోషించెను
భారతజనతాహృదయం!

కన్నతల్లివదనమ్మున
కాశ్మీరం కాశ్మీరం!
అపహరింప వచ్చి రదే!
అయూబ్ ఖాన్ పరివారం!

నీవు విలయరుద్రుడ వై
నిప్పులు కురవాలీ!
ఆయగ్ని జ్వాలల రిపు
లాహుతి కావాలీ!

నడుము కట్టి ముందుకు రా !
నవభారతయువవీరా !
జయభేరీ మ్రోయింపుము
జగతి యశము నిండారా !

నీశౌర్యము గాంచి జగము
నీరాజన మొసగాలీ !
కన్నతల్లి నిన్ను చూచి
గర్వముతో పొంగాలీ ! !

జై జవాన్ ! జై కిసాన్ !!

భారతీయపౌరుడా !
ఓయజేయవీరుడా !
కదలిరా ! కదలిరా ! కదలిరా ! !

సరిహద్దుల దురాక్రమణ
సవాలురా మనజాతికి !

మ్రోచ్చరించురిపు సైచుట
మ్రోచ్చకదా మనఖ్యాతికి !

శాంతికోముకుల గుండెల
జ్వాల రగిల్చెను విరోధి !
నిదురించెడుసింహములను
కదలించెనురా విరోధి !

శాంతికోముకుడు ప్రధాని
శాస్త్రి విజృంభించినాడు !

వామనత్వమున త్రివిక్ర
మత్వము ప్రకటించినాడు !!

జై జవాన్ ! జై కిసాన్ !

సాదు రేగెనేని తలపో
లానకాని నిలువదురా !
విరోధులను నిరోధించి
విజయుడవై తిరిగిరా !

కదలి రా ! కదలి రా !
జై జవాన్ ! జై కిసాన్ !

నీజాతియశమ్ము జగతి
నిండింపుమురా జవాన్ !
బంగారము మనపొలాల
పండింపుమురా కీసాన్ !

కదలి రా ! కదలి రా !
జై జవాన్ ! జై కిసాన్ !

అమరవీరుడు

హిమాలయాల్లో ప్రతిధ్వనించిన
దెవ్వరిదో యీసింహగర్జనం ?
యమాలయానికి గమింప నెంచెద
రెవరో ఆకవ్వించుదుర్జనం ?

పాటన్‌టాంకులను ప్రేల్చి
పగవారిని నేల కూల్చి
ధీటుగ ముందునకు సాగు
మేటిమగం డెవ డీతడు ?

'జయహిం' దని నేల కొరిగి
సైనికతతివంక తిరిగి
సాగిపొండు ముందున కను
శౌర్యధనుం డెవ డీతడు ?

'మాతృదేశ మిది నా' దని
'మతములతో పని లే' దని
దేశమాత కాత్మార్పణ
చేసినఘను డెవ డీతడు ?

అరరే ! అద్భుతపరాక్ర
మాతిశయుం డెవ డీతడు ?
పరమవీరచక్రమహా
బిరుదాంకితు డెవ డీతడు ?

భరతమాతముద్దుబిడ్డ
భళిరా ! అబ్దుల్ హమీదు !
భరతజాతిహృదయమ్మున
చిరంజీవి యైనజోదు ! !

కారుమబ్బులు

కా రెక్కానమబ్బు లయూబ్
ఖానువోలె గర్జించెను !
విద్వేషి ఫిరంగులట్లు
పిడుగులు తెగ వర్షించెను !

నల్లయెడదవాడు తనకు
అల్లన నెదు రై నిల్వగ
తెల్లనిమనవాహినియొగ
మెల్ల జేవుర్రించెను !

విశ్వశాంతికై తపించు
విమలభరతవాహినిలో
వీరరస మొక్కసారి
వెల్లువ యై యుప్పొంగెను !

వెనుదీయక లాహోరున
మనవాహిని విహరింపగ
నింగిలోన నేలపైన
నిండి తానె కనిపింపగ

తనజీవనసామగ్రులు
మనవాహినివశ మొనర్చి
దీల్లవోయి కారుమబ్బు
తెల్లవోయి కనిపించెను !

అశాంతము లంది యెటో
అవి యదృశ్య మై పోయెను !
అయూబ్ ఖాన్ పగటికలల
యటు లదృశ్య మై పోయెను ! !

స్వాతంత్ర్యదినోత్సవం!

ఇది స్వతంత్రదినోత్సవం !
ఇది పతాకదినోత్సవం !
ఇది హిమాచలసేతుమధ్యమ
హీప్రజానయనోత్సవం !

మాతృదాస్యము తలగద్రోసిన
మానధనులమహోత్సవం !
భారతీయమహాజనావళి
బ్రతుకు పండినఉత్సవం !

దేశరక్షకు పౌరు లందఱు
దీక్ష గైకొనుఉత్సవం !
అమరవీరులదేశభక్తికి
అంజలించుమహోత్సవం !

మనపతాకము లాల్ఖిలాపై
మొనసి యెగిరేఉత్సవం!
బాపుజీజవ్హారులు కని దీ
వనలు కురిసేఉత్సవం!!

భరతమాతకు ప్రజలు హృదయా
ర్పణ మొనర్చుమహోత్సవం!
ఉల్లముల జాతీయభావము
ఉరక లేసేఉత్సవం!

అమ్మ భారతి విజయగీతిక
లాలపించుమహోత్సవం!
శ్రావ్యముగ 'జయహింద్' నినాదము
జగతి నిండుమహోత్సవం!

ఇది స్వతంత్రదినోత్సవం!
ఇది పతాకదినోత్సవం!
ఇది హిమాచలసేతుమధ్యమ
హీప్రజానయనోత్సవం!!

కన్నతల్లి

విశ్వశాంతిసవిత్రి నను గన్నతల్లి !
వీరభారతనేత్రి నను గన్నతల్లి !

ఇంతచల్లనితల్లి యిం కొకతె కనరాదు !
ఇట్టివీరప్రసవ యిక నెందు కనరాదు !

అన్నివిద్యలలోన అమ్మయే కనిపించు !
అన్నిమతములలోన అమ్మరూపమె తోచు !

భారతీయుడ వన్నపే రొక్కటే చాలు
నీరాజనం బిచ్చు నీరేడులోకాలు !

ఈగాలి - ఈనేల - ఈపవిత్రజలాలు -
ఇచటిప్రత్యణువు నాయెదకు వెన్నెలజాలు !

ఇచట జన్మించినా నెంతపుణ్యమ్మో !
ఇచ్చోటినాజన్మ మెంతధన్యమ్మో !

C. P. BROWN
MEMORIAL LIBRARY
Acc No 2110
Date
CUDDAPAH.

SUMAANJALI

BY

V. LAKSHMIPATHI RAO, M. A.,

ఇతర కృతులు

వీరభారతము	(ప్రబంధము)
జలదగీతి	(మేఘసందేశమువ కాంధ్రీకృతి)
పారిజాతసౌరభము	(పద్యకావ్యము)
స్వతంత్రభారతి	(గేయగ్రంథము)
రాధికా ప్రణయము	(గేయకావ్యము)
కవితాలోకము	(గేయకావ్యము)
మణిమాల	(ముక్తకములు)
అనార్కలి	(సంగీత రూపకము)
వసంతోదయము	(నవల)
బాలభారతి	(బాలసాహిత్యము)
గీతాంజలి	(రవీంద్రునికృతి కాంధ్రీకృతి)
కవితావసంతము	(గేయకావ్యము)
వేంకటేశ్వర శతకము	(భక్తిశతకము)
దీపం ఆరిపోయింది	(నాటిక)

ప్రతులకు : తెలిదేవర సుబ్బారావుగారు

మాచవరం

రామచంద్రపురం తాలూకా

తూ॥ గో॥ జిల్లా; (A. P.)